## భావి భారత నిర్మాణ శిల్పి రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా



**పెద్దవంగర, ఆగస్టు 20 (నమస్తే మహాప్రభ):**
పెద్దవంగర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి, భావి భారత నిర్మాణ శిల్పిగా పేరొందిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రంగు మురళి మరియు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో సమాచార సాంకేతిక విప్లవానికి, యువతకు అవకాశాల విస్తరణకు, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని కొనియాడారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలనే దూరదృష్టితో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత నాయకుడిగా రాజీవ్ గాంధీని స్మరించారు.కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, జిల్లా నాయకులు దంతాలపల్లి రవి, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ,బిఐ ఎఎంసి డైరెక్టర్ గోపాల్ నాయక్, మండల నాయకులు పొడిశెట్టి సైదులు, వేణు, బండారి వెంకన్న, సీతారామ్ నాయక్, శ్రీనివాస్, మలే మోహన్ రావు, లింగమూర్తి, సత్యం, రవి, నరేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్



**పాపన్నపేట ఆగస్టు 20( మహాప్రభ)**
పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీని గురువారం రోజు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నుకున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు.పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా లింగంపేట నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కన్నెగంటి వెంకట క్రిష్ణ (నాని,లక్ష్మీనగర్),హీరాలాల్ (డాక్య తండా),రవి(పాడిచన్ పల్లి తండా),రాజశేఖర్ (అరెపల్లి), ట్రెజరర్ గా కొనిశీటి రాజేందర్ (కుర్తివాడ),ప్రధాన కార్యదర్శులుగా నీరుడి రమణ(చీకోడ్),బ్యాగరి బాబు(గాంధారి పల్లి),సాలె హనుమంతు(కొడపాక),భూమన్నల రవీందర్ (సీతానగర్), ముచ్చ బాగయ్య(ఆర్కెల),పుట్టల దుర్గయ్య (గాజుల గూడెం),కార్యదర్శులుగా చాకలి నర్సింలు (నార్సింగి),కుర్మ నాగరాజు(ముద్దాపురం),లక్ష్మపురం మల్లేశం(పాత లింగయ్య పల్లి), పిల్లుట్ల పోచయ్య (దౌలా పూర్),కట్ట సుధాకర్ (రామతీర్థం),తిప్పపురం రమేష్ గౌడ్(కొత్తపల్లి), తలారి యాదగిరి(నాగ్సన్ పల్లి),బొల్లి కిరణ్ (యూసుఫ్ పేట), బానోత్ రాజు(మోదల కుంట తండా), కర్రోళ చంద్రశేఖర్(బాచారం) లను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## గ్రామ సంఘంలో సంఘాల బలోపేతంపై శిక్షణ

**-మహిళా సంఘాలకు సీనియర్ సీఆర్పీలతో అవగాహన**

**-స్వయం సహాయక సంఘాలకు శిక్షణా తరగతులు**



**గాంధారి, ఆగస్ట్ 20 (మహాప్రభ)**
మండల కేంద్రంలోని గాంధారి గ్రామ సంఘంలో స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం సీనియర్ సీఆర్పీలచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సంఘాల నిర్వహణ, పుస్తకాల నిర్వహణ, విధులు, బాధ్యతలపై మహిళా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసన్నకుమార్, గ్రామ సంఘ అధ్యక్షురాలు భారతమ్మ, వీవోఏలు లావణ్య, వనిత తదితరులు పాల్గొన్నారు.

## రమావత్ సుకిని మృతి బాధాకరం

-కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



**పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 20 మహాప్రభ**
పడమటి తండాకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు రమావత్ సుకిని మృతి బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ అన్నారు. గురువారం సుకిని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన.. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుకిని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భీల్యా నాయక్ భరోసా ఇచ్చారు. అనంతరం సుకిని కుమారుడు రమావత్ బోడియాకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ కిషన్ నాయక్, బోడియా నాయక్, దీప్లా నాయక్, రమావత్ లోక, ఎండి ఇలియాస్ పటేల్, మోతీలాల్ నాయక్, రమేష్ నాయక్, శ్రీను, కిష్టు, రవి, నేనావత్ నాగార్జున నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అభివృద్ధి పనుల వేగం పెంచండి.

**- ఎంపీ డీకే అరుణ.**

**-కొవిడ్ సమయంలో తొలగించిన రైల్ స్టాప్స్.. పునరుద్ధరించాలి.**

**- ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తి మేరకు మలక్ పేట్ (హైదరాబాద్) రైల్వే స్టేషన్ లో హైదరాబాద్ డెక్కన్ (నాంపల్లి - కర్నూల్ ) హంద్రీ ఎక్స్ప్రెస్ (17027/17028) రైలు ఆపేందుకు అంగీకరించిన రైల్వే.**

**-ఎంపీ డీకే అరుణ**



**దేవరకద్ర ఆగస్టు 20 మహాప్రభ**
ఈ రోజు సికింద్రాబాద్ రైల్ నిలయంలో తెలంగాణ పార్లమెంట్ సభ్యులతో రైల్వే ఉన్నతాధికారుల సమావేశంలో జరిగింది. సమావేశంలో ఎంపీ డీకే అరుణ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని రైల్వే అభివృద్ధి పనుల పురోగతి పై ఒక్కొక్కటిగా అడిగి తీసుకున్నారు. గత సమావేశంలో ఇచ్చిన ప్రపోజల్ లలో ఎన్ని మంజూరు అయ్యాయి, మిగిలిన ప్రపోజల్ ఏ స్టేజ్ లో ఉన్నాయని, వాటిని త్వరిత గతిన ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు వేగవంతం కృషి చేయాలని అన్నారు. ఇప్పటివరకు సెంట్రల్ రైల్వే బోర్డుకు పంపిన ప్రతిపాదనలు ఏ స్టేజ్ లో ఉన్నాయని ఎంపీ డీకే అరుణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అమృత భారత్ స్టేషన్ షాద్ నగర్,జడ్చర్ల, మహబూబ్ నగర్,గద్వాల జోగులాంబ స్టేషన్ లలో వందే భారత్ అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల కల్పన పనులు సాగుతున్నాయి. జోగులాంబ గద్వాల స్టేషన్ లో పనులు పూర్తయ్యాయి. ప్రారంభానికి సిద్ధంగా ఉంది. వందే భారత్ అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా షాద్ నగర్ - జడ్చర్ల స్టేషన్ లు మార్చి 2027, మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ జూన్ 2027 నాటికి,గద్వాల రైల్వే స్టేషన్ ఏప్రిల్ 2027 నాటికి పూర్తి చేస్తామని సమీక్షలో వెల్లడించారు. మహబూబ్ నగర్ పట్టణంలో టిడీగుట్ట ROB మంజూరు జరిగింది, త్వరలో భూసేకరణ పూర్తయిన వెంటనే, టెండర్లు పిలుస్తామని అధికారులు తెలిపారు.

- వీరన్న పేట,బోయపల్లి, తిమ్మసాని పల్లి =ాదీ లు, మోతి నగర్ =ాసూ (లిమిటెడ్ హైట్ సబ్ వే)ఫిజబులిటి రిపోర్ట్ వచ్చింది మంజూరు దశలో ఉన్నాయి. మంజూరు అయిన వెంటనే ఆ పనులు మొదలు పెట్టడం జరిగింది.
- దేవరకద్రలో =ాసూ మంజూరు అయ్యింది ఈ ఏడాది సెప్టెంబర్ లో టెండర్స్ ఆహ్వానిస్తామని తెలిపారు.
- వనపర్తి స్టేషన్ రోడ్ లో ROB మంజూరు అయ్యింది.

గతంలో ROB,RUB లకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు ఇచ్చేది. దీంతో రాష్ట్రప్రభుత్వాలు వాటా నిధులు మంజూరు చేయక ఆలస్యం అవుతుందని,ప్రస్తుతం పూర్తిగా కేంద్రం వంద శాతం నిధులు అందజేస్తుంది.

- శ్రీరామ్ నగర్ లో కూడ ROB ప్రపోజల్ పంపడం జరిగింది. దానికి కూడా మంజూరు కూడా వచ్చింది
- మరికల్ - ఇబ్రహీంపట్నం RUB లో వాటర్ లాగింగ్ పాయింట్ లో నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దాని పై చర్యలు తీసుకున్నారు.
- మహబూబ్ నగర్ టౌన్ లో రెండవ లైన్ (ట్రాక్) కు మూడు ఏరియాలలో భూ సేకరణ జరిగింది. అక్కడి నివాసితులు ఇండ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆలస్యం చేయకుండా భూ సేకరణ పూర్తి చేయాలని కోరడం జరిగింది.
- గద్వాలలో రెండవ లైన్ పనులు కూడా మంజూరు చేయించడం జరిగింది. ఆ పనులు త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు వెల్లడించారు.
- కొవిడ్ సమయం నుంచి వనపర్తి,మక్తల్ లోని కృష్ణా, గద్వాల లో రైల్స్ స్టాప్స్ తీసివేశారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు వాటిని పునరుద్ధరించాలని కోరడం జరిగింది. వాటిని పరిశీలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ - రాయచూరు వెళ్ళే రైలు టైమింగ్ మార్చాలని కోరడం జరిగింది. టైమింగ్ మార్పులలో ఇబ్బందులు ఉన్నాయని కొత్త రైలు కోసం ప్రతిపాదనలు పంపుతున్నామని అధికారులు తెలిపారు.

-కృష్ణా - వికారాబాద్ లైన్ కు ఐూ= పూర్తయింది. వాటి పనులను త్వరగా ప్రారంభించాలని కోరాను.

- గద్వాల - డోర్నకల్ కొత్త లైన్ ఐూ= పూర్తి అయ్యింది.

-గద్వాల - మాచర్ల లైన్ ఏళ్లతరబడి పెండింగ్ లో ఉంది దానిని పరిశీలించాలని కోరాం.

-జడ్చర్ల - మిర్యాలగూడ, వికారాబాద్ - తాండూరు కొత్త లైన్ కోసం పరిశీలించాలని అధికారులను కోరడం జరిగింది.

# ఎస్సీ, ఎస్టీ సమస్యలపై కమిషన్ చైర్మన్‌కు వినతి



**పెద్దవంగర, ఆగస్టు 20 (మహాప్రభ)**
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబులను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పెద్దవంగర మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కమిషన్ తరఫున తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్, సభ్యులు హామీ ఇచ్చినట్లు ఐలయ్య తెలిపారు.
భక్తుల సౌకర్యార్థం శరవేగంగా సీసీ రోడ్డు పనులు
**వైభవంగా శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు**
దేవరకద్ర ఆగస్టు 20 మహాప్రభ దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలోని ఉరగుట్టపై కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. శ్రావణమాసంలో అత్యంత వైభవంగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గుట్టపైకి వెళ్లే ఘాట్ రోడ్డు అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి.
భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గుట్టపైకి సురక్షితంగా చేరుకునేలా సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా రహదారి పటిష్టంగా ఉండేలా సీసీ రోడ్డు పనులను చేపడుతున్నారు. గుట్టపైకి వెళ్లే మార్గం అభివృద్ధి చెందడంతో భక్తుల సౌకర్యం మరింత మెరుగుపడనుంది.
దేవరకద్ర ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ టక్కరి రామాంజనేయులు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ, కాంట్రాక్టర్లు మరియు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఘాట్ రోడ్డు సీసీ పనులను శరవేగంగా పూర్తి చేయిస్తున్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ, శ్రీ రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. స్వామివారి కృపతో బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.
ఉరగుట్టపై ప్రకృతి ఒడిలో కొలువైన శ్రీ రంగనాయక స్వామివారిని దర్శించుకునేందుకు శ్రావణమాసంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. భక్తుల అడుగులకు అనుగుణంగా గుట్టపైకి సాగే మార్గం సుందరంగా, పటిష్టంగా మారుతుండటంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల వేళ భక్తుల సౌకర్యమే లక్ష్యంగా సాగుతున్న ఘాట్ రోడ్డు సీసీ పనులు వెంకటాయపల్లి ఆధ్యాత్మిక వైభవానికి మరింత వన్నె తెచ్చేలా నిలవనున్నాయి.

# భక్తుల సౌకర్యార్థం శరవేగంగా సీసీ రోడ్డు పనులు

**-వైభవంగా శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు**





**దేవరకద్ర ఆగస్టు 20 మహాప్రభ**
దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలోని ఉరగుట్టపై కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. శ్రావణమాసంలో అత్యంత వైభవంగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గుట్టపైకి వెళ్లే ఘాట్ రోడ్డు అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గుట్టపైకి సురక్షితంగా చేరుకునేలా సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా రహదారి పటిష్టంగా ఉండేలా సీసీ రోడ్డు పనులను చేపడుతున్నారు. గుట్టపైకి వెళ్లే మార్గం అభివృద్ధి చెందడంతో భక్తుల సౌకర్యం మరింత మెరుగుపడనుంది. దేవరకద్ర ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ టక్కరి రామాంజనేయులు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ, కాంట్రాక్టర్లు మరియు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఘాట్ రోడ్డు సీసీ పనులను శరవేగంగా పూర్తి చేయిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ, శ్రీ రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. స్వామివారి కృపతో బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఉరగుట్టపై ప్రకృతి ఒడిలో కొలువైన శ్రీ రంగనాయక స్వామివారిని దర్శించుకునేందుకు శ్రావణమాసంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. భక్తుల అడుగులకు అనుగుణంగా గుట్టపైకి సాగే మార్గం సుందరంగా, పటిష్టంగా మారుతుండటంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల వేళ భక్తుల సౌకర్యమే లక్ష్యంగా సాగుతున్న ఘాట్ రోడ్డు సీసీ పనులు వెంకటాయపల్లి ఆధ్యాత్మిక వైభవానికి మరింత వన్నె తెచ్చేలా నిలవనున్నాయి.

# రైస్ మిల్లులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**మంథని, ఆగస్టు 20 మహాప్రభ**
మంథని మండలంలోని సూరయ్య పల్లి గ్రామంలో గల శ్రీలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ మిల్లులో గురువారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2022, 23 ఆర్థిక సంవత్సరంలో యాక్షన్ పాడికి సంబంధించి మిల్లు యజమాని 8.60 కోట్లు ప్రభుత్వానికి బకాయి ఉండగా, విజిలెన్స్ అధికారులు బకాయి చెల్లించాలని సూచించడంతో 50 లక్షలకు చెక్కు రాసి ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు బకాయి మొత్తం చెల్లిస్తానని మిల్లు యజమాని అధికారులకు తెలిపాడు. ఈ తనిఖీలో విజిలెన్స్ డిఎస్పి సీతారెడ్డి, సిఐలు అనిల్ కుమార్, వరుణ్ కుమార్, తహసిల్దార్ దినేష్ చంద్ర సివిల్ సప్లై డిటి పోచయ్య, ఎఫ్ ఐ రాజిరెడ్డి సంబంధిత అధికారులు ఉన్నారు..

